మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
శనివారం | 26 | ఆగస్టు | 2023 | పేజీలు : 8


## మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు కెసిఆర్ దొంగ హామీలతో ముందుకొస్తున్నారు

- ఆయన హామీలకు అంతు లేదు.. ఆచరణకు సాధ్యం కాదు...
- చంద్రమండలంలో కూడా మూడెకరాలిస్తానంటారు..
- ప్రజలు జాగరూకతతో ఉండాలి
- కెసిఆర్ ప్రకటించిన జాబితాలో సగం మందికి టిక్కెట్లు రావు

: బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్



2 లో

# హుస్నాబాద్ తెరపైకి బిసి కార్డు

- పొన్నం రాక వెనుక బిసి అస్త్రం
- అలిగిరెడ్డి తీరుపై సొంత పార్టీలోనే గుస్సా



చిగురుమామిడి, ఆగస్టు 25 (మనం న్యూస్): రానున్న ఎన్నికల్లో హుస్నాబాద్ అసెంబ్లీ బరి నుంచి కరీంనగర్ మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పొన్నం ప్రభాకర్ పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. హుస్నాబాద్ నుంచి బరిలో ఉంటున్నట్లు శుక్రవారం గాంధీభవన్లో దరఖాస్తు చేసుకున్నారు అని తెలుస్తోంది. ఇప్పటికే ఈ ని యోజకవర్గంపై కన్నేసి సభలు, సమావేశాలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్రెడ్డి తీరుపై సొంత పార్టీలోనే అసంతృప్తి ఉండడం.. ఆయన పార్టీ కార్యకర్తలను పట్టించుకోవ డంలేదనిఅపవాదు ఉండడం పొన్నం ప్రభాకర్కు కలిసి వచ్చే అంశంగా కనిపిస్తోంది. మరోవైపు పార్టీ అధిష్టానం కూడా ప్రతి పార్లమెంట్ పరిధిలో రెండు అసెంబ్లీ స్థానాలను బీసీలకు కేటాయిస్తామని ప్రకటించడం కూడా పొన్నం రాకకు మార్గం సుగమంగా తెలుస్తోంది.

కాంగ్రెస్ పార్టీలో అంచలంచలుగా ఎదిగిన పొన్నం చదువుకునే రోజుల్లోనే ఎన్ఎస్యుఐ నాయకునిగా రాజకీయ జీవితం ప్రారంభించిన పొన్నం ప్రభాకర్, పార్టీలో అంచలంచెలుగా ఎదిగారు. ఎలాంటి గాడ్ పాదర్ లేకున్నా.. సొంతంగా క్యాడర్ను సంపాదించుకున్నారు. పార్టీ ఎంపీ అభ్యర్థి గా ప్రకటించడంతో కరీంనగర్ నుంచి బరిలో నిలిచి ఎంపీగా ఎన్నికై సత్తా చా టారు. ఆ సమయంలో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడడంతో ఉద్యమానికి తన మద్దతు ప్రకటించారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకిస్తూ.. ఆంధ్రానాయకులు పార్లమెంట్లో రభస సృష్టించగా.. వారిని దీటుగా ఎదుర్కొన్నారు. ఆ సమయంలో పెప్పర్ స్ప్రే దాడులకు గురయ్యారు. ఆ సమయంలో ఆయన పేరు మారుమోగింది. బీసీ నాయకుడిగాను జనాల్లో మంచి పేరు తెచ్చుకున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఉండడం.. ఇక్కడ బీసీల సంఖ్య అధికంగా ఉండడం కూడా ఆయనకు ఈ ఎన్నికల్లో పోటీ చేస్తే కలిసివచ్చే అవకాశముందని స్థానిక నాయకులు చర్చించుకుంటు న్నారు. ఆయనను ఈ స్థానం నుంచి పోటీలో దించితే బీసీ కార్డుపై గెలిపించుకుంటామని కూడా నాయకులు, కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.




# పేదల బియ్యంతో పెద్దోళ్ల దందా

### గుట్టుగా రాత్రి వేళల్లో రైస్ మిల్లులకు తరలింపు

వెల్గటూర్, ఆగస్టు 25 (మనం న్యూస్): పేదల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రూపాయి కే కిలో బియ్యం పంపిణి పథకం పక్కదారి పడుతోంది. ఉమ్మడి వెల్గటూర్, ఎండ పల్లి మండలాల వ్యాప్తంగా పి డి ఎస్ బి య్యం అక్రమ రవాణా విక్రయం జోరుగా సాగుతోంది. చౌక ధర ల దుకాణాల ద్వారా సరఫరా చేసే పేదల బియ్యం పై పెద్దోళ్లు కన్నేసి అక్రమ మార్గంలో రాత్రికి రాత్రే రైస్ మిల్లుల కి తరలించి రీసైక్లింగ్ చేస్తూ ఎఫ్ సి ఐ కి విక్రయించి పెద్ద మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారు.

**క్షేత్ర స్థాయిలో బియ్యం సేకరణః**

ప్రభుత్వం అందించే రేషన్ బియ్యాన్ని లబ్ధి దారులు ప్రతి నెల రేషన్ తీసుకోకపోతే కార్డు రద్దు అవుతుందనే భయంతో బియ్యాన్ని తీసుకోవటం, దొడ్డు రకం కావటంతో ఈ బియ్యం తినడానికి ప్రజలు ఇష్ట పడక విక్రయిస్తున్నారు. దీన్నే ఆసరా గా చేసుకున్న అక్రమార్కులు క్షేత్ర స్థాయిలో దళారులతో ఒప్పందం చేసుకుని కొందరు చౌక దుకాణాల డీలర్ల ను కూడా ఇందులో భాగస్వామ్యం చేసి నేరుగా లబ్ధి దారుల నుండే కోనుగోలు చేస్తున్నారంటే అతిశయోక్తి కాదు.ప్రతి నెల 1 వ తేదీ నుండి 20 మద్యలో లబ్ధి దారుల ఇళ్లల్లోకి వెళ్లి ఆటో లతో కీలో 12 చొప్పున సేకరించి ఎండపల్లి మండలం లోని రాజారాంపల్లి అడ్డాగా తాత్కాలికంగా పీడీఎస్ బియ్యాన్ని నిల్వ చేస్తున్నారు. ఎవరికి అనుమానం రాకుండా రాత్రి వేళ గుట్టు చప్పుడు కాకుండా బోలేరో వాహనాలు,డీసీఎం వాహనాలతో ముందుగానే చేసుకున్న ఒప్పందం మేరకు మిల్లుల కు తరలిస్తూ ఎఫ్ సి ఐ అందించే బియ్యంలో కలుపుతూ రీసైక్లింగ్ చేస్తూ మళ్లీ ఎఫ్ సి ఐ కే విక్రయిస్తున్నారు.



**ఇంత జరుగుతున్నా చోద్యం చూస్తున్న అధికారులుః**

ఉమ్మడి మండల వ్యాప్తంగా రేషన్ బియ్యం దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా నడుస్తుంది. గతంలో వెల్గటూర్, కప్పారావు పేట, గుల్లకోట గ్రామాల్లో మిల్లులు ఇళ్ళల్లో అక్రమం గా నిల్వ ఉంచిన బియ్యాన్ని పౌర సరఫరా శాఖ అధికా రులు దాడులు చేసి సీజ్ చేసి కేసులు నమోదు చేసినా వారిలో మార్పు రావడం లేదు. ఈ అక్రమ దందాకు అలవాటు పడ్డ మిల్లర్లు యథా రాజా తథా ప్రజా అన్న రీతిలో అక్రమ దందాకు తెర లేపడం ,సం బంధిత శాఖ అధికా రులు కూడా చూసి చూడ నట్లు వ్యవహరిస్తుం డటం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్ప టికైనా పేదల బియ్యాన్ని పక్కదారి పట్టకుండా అక్ర మార్కుల కు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు

# కెసిఆర్ దొంగ హామీలతో ముందుకొస్తున్నారు

**ఆయన హామీలకు అంతు లేదు.. ఆచరణకు సాధ్యం కాదు...**

**చంద్రమండలంలో కూడా మూడెకరాలిస్తానంటారు..**

**ప్రజలు జాగరూకతతో ఉండాలి**

**కెసిఆర్ ప్రకటించిన జాబితాలో సగం మందికి టిక్కెట్లు రావు**

**గణేష్ ఉత్సవాల పేరిట ఎమ్మెల్యేలకు కెసిఆర్ డబ్బులు పంపారు**

**బిఆర్ఎస్‌కు ఓటేస్తే తెలంగాణ ప్రజల బతుకులు సర్వనాశనమే**

**కెసిఆర్ బిడ్డకు టికెటిస్తే.. 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలైనట్లేనా..?**

**బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్**



కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 25 (మనం న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు ఎన్ని దొంగ హామీలైనా ఇచ్చేందుకు సిద్ధమయ్యారని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. చంద్రయాన్ 3 విజయవంతమైన నేపథ్యంలో ప్రజలను నమ్మించేందుకు బిఆర్ఎస్ ను గెలిపిస్తే ఒక్కో కుటుంబానికి చంద్ర మండలంలో మూడెకరాల భూమి ఇస్తానని హామీ ఇచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదని ఎద్దేవా చేశారు. కెసిఆర్ హామీలకు అంతుండ దని, అవి ఆచరణకు సాధ్యం కావని వ్యాఖ్యానించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే లంతా 30 శాతం కమీషన్లు తీసుకుంటున్నారని చెప్పిన కెసిఆర్, వారందరినీ బిఆర్ఎస్ అభ్యర్థులుగా ప్రకటించడం విడ్డూరమన్నారు. దీని వెనుక కెసిఆర్ మాస్టర్ ప్లాన్ ఉందని, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సమయానికి అందులో సగం మందికి టిక్కెట్లు ఇవ్వకుండా ఎగ్గొడతారన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలో చాలా మంది బిజెపిలో చేరేందుకు సిద్ధమయ్యారని తెలుసుకున్న కెసిఆర్ దాన్ని అడ్డుకునేందుకు హడావుడిగా అందరికీ టిక్కెట్లు ఇస్తున్నట్లు ప్రకటిస్తూ అభ్యర్థుల జాబితాను విడుదల చేశారని చెప్పారు. ఎమ్మెల్యే ప్రవాసీ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటిస్తున్న ఇతర రాష్ట్రాల ఎమ్మెల్యేలు శుక్రవారం ఉదయం బండి సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కర్నాటక, తమిళనాడు, యూపీ, అసోంకి చెందిన ఎమ్మెల్యేలు సికె.రామస్వామి, బస్వరాజ్, ధర్మేశ్వర్ కోన్వర్, దిగంత కలిత, మునిరాజ్, శశాంక్ త్రివేది, హేమంత తగురియా తదితరులు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితి, ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై సంజయ్‌తో చర్చించారు. అంతకుముందు శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం పర్వదినం సందర్భంగా ఆయా ఎమ్మెల్యేలతో కలిసి బండి సంజయ్ కరీంనగర్ లోని మహాశక్తి ఆలయాన్ని సందర్శించారు. వారితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ బిడ్డకు టిక్కెట్ ఇస్తే మహిళా రిజర్వేషన్లకు న్యాయం జరిగినట్లేనా..? 33 శాతం రిజర్వేషన్లు అమలైనట్లేనా? అని ప్రశ్నించారు. మొదటి కేబినెట్‌లో ఒక్క మహిళకు కూడా ఎందుకు చోటు ఇవ్వలేదని, ఇప్పుడెంత మంది మహిళలున్నారో కేసీఆర్ బిడ్డ కవిత సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. బిజెపిలో చేరేందుకు సిద్ధంగా ఉన్న బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలను అడ్డుకునేందుకే బిఆర్ఎస్ అభ్యర్థుల జాబితాను కెసిఆర్ హడావుడి విడుదల చేశారన్నారు. ఎన్నికల సమాయానికి సర్వేల పేరుతోనో, ప్రజలను ఇబ్బంది పెడుతున్నారనే సాకుతోనో సగం మంది సిట్టింగులకు టిక్కెట్లు ఎగ్గొట్టడం ఖాయమని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ కు సంబంధించి 30 మంది ఎమ్మెల్యే అభ్యర్థులకు ముందుగానే కెసిఆర్ డబ్బులిచ్చారని, వారు గెలిస్తే బిఆర్ఎస్‌లోకి తీసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నదే ఆయన ఎత్తుగడ అని సంజయ్ పేర్కొన్నారు. కెసిఆర్ చెబుతున్న అబద్ధపు హామీలు, ఆచరణకు సాధ్యం కాని మోసపూరిత వాగ్దానాల పట్ల ప్రజలు జాగరూకతతో ఉండాలని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ కనుమరుగై, రాష్ట్ర ప్రజల సహకారంతో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.







శ్రావణ మాసం రెండో శుక్రవారం శ్రీ వరలక్ష్మి వ్రతం సందర్భంగా కరీంనగర్‌లోని శ్రీ మహాశక్తి దేవాలయంలో ప్రత్యేక అలంకరణలో కొలువై ఉన్న శ్రీ మహాదుర్గ, శ్రీ మహా సరస్వతి, శ్రీ మహాలక్ష్మి అమ్మవార్లు...

## కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులుగా శ్రీధర్ గౌడ్



వేములవాడ టౌన్, ఆగస్ట్ 25 (మనం న్యూస్): వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నేరెళ్ల శ్రీధర్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి శుక్రవారం శ్రీధర్‌గౌడ్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నేరెళ్ల శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి శాయశక్తుల కృషి చేస్తానన్నారు. రానున్న ఎమ్మెల్యే ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగర వెంకట స్వామిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమరయ్య, కనికరపు రాకేష్, నాగుల రాము గౌడ్. పోతుగంటి వెంకన్న, దాడి మల్లేశం, మండే రాజు, పబ్బ శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిపి మండల్ జయంతి వేడుకలు

ఇల్లందకుంట, ఆగస్టు 25 (మనం న్యూస్): బిసి రిజర్వేషన్ల పితామహులు బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జన్మదిన వేడుకలను బిసి సంక్షేమ సంఘం ఇల్లందకుంట మండల అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణ కూడలిలో బిపి మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు, కారింగుల రాజేందర్, ప్రధాన కార్యదర్శి, గైకోటి రాజు, కోశాధికారి, జంపాల రితేష్ నాయి, గడ్డి గోవర్ధన్,చింతల కౌశిక్, సమ్మెట రామకృష్ణ, గుండారపు సాయి, సమ్మెట ప్రవీణ్, వంగ రాజు,



మురహరి శ్రీనివాస్, తోడేటి మధు, గందం రవీందర్, తోట రాజు, పుట్ట శ్రావణ్, నర్మేటి హరిక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# డిస్కౌంట్ డాక్టర్ సంజయ్‌ని ఆదరించండి

## ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

కోరుట్ల, ఆగస్టు 25 (మనం న్యూస్): డిస్కౌంట్ డాక్టర్ గా పేరు తెచ్చుకున్న తన కుమారుడు సంజయ్ ని ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదరించాలని ఎమ్మెల్యే రావు పిలుపునిచ్చారు. కోరుట్ల పట్టణంలోని కటకం సంగయ్య ఫంక్షన్ హాల్లో వికలాంగులు, బీడీ టేకేదారుల పెన్షన్‌ప్రొసీడింగ్‌లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో బిఆర్ఎస్ ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తోందన్నారు. బీడీ పెన్షన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం తెలంగాణ అలాగే ఇప్పుడు టేకేదారులకు కూడా పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణయేనన్నారు. వికలాంగుల పెన్షన్ ని వెయ్యి రూపాయల పెంపుతో 4,016 రూపాయలు గౌరవంగా అందిస్తున్నారన్నారు. తెలంగాణలో అత్యధిక సీఎం రిలీఫ్ ఫండ్ లు కళ్యాణలక్ష్మిలు పొందుతున్న కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. ఇప్పుడు తన కుమారుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ముందుకు వస్తున్నారని, ఆయనను ఆశీర్వదించాలని కోరారు. హైదరాబాదులోని పెద్ద కార్పొరేట్ హాస్పిటల్లో ఎంతోమందికి కి సేవ చేస్తూ డిస్కౌంట్ డాక్టర్ గా పేరొందిన వ్యక్తిగా రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కూడా తన కుమారుడు మెట్ పల్లి, కోరుట్ల పట్టణంలో తన వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ



కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు సర్పంచులు ఉప సర్పంచ్లు ఎంపీటీసీలు యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో వరలక్ష్మీ వ్రత పూజలు

లక్షెట్టిపేట్, ఆగస్టు 24 (మనం న్యూస్ ): స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రత పూజలను వేద పండితులు, పురోహితులు వినోద్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు వారి మాతృమూర్తులు పూజల్లో పాల్గొని అమ్మవారిని కొలుచుకున్నారు. అనంతరం వినోద్ శర్మ మాట్లాడుతూ శ్రీ మహా విష్ణువు జన్మనక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణమాసంలో ఈ వ్రతాన్ని చేస్తే విశేష ఫలితాలు ఉంటాయన్నారు. సర్వమంగళ సంప్రాప్తి కోసం, సకల అభిష్టాలు నెరవేరుతాయని, నిత్య సుమంగళీగా వర్ధిల్లుతామని నమ్ముతూ స్త్రీలు ఈ వ్రతాన్ని చేస్తారని తెలిపారు. తద్వారా అమ్మవారి కరుణాకటాక్షాలు పొందుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, పాఠశాల అధ్యక్షులు నలుమాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్,ఉప్పుల రామ్ కిషన్, ప్రధానాచార్యులు తొగరి పెంటయ్య, ఆచార్యులు, విద్యార్థులు, పట్టణ పరిసర గ్రామాలలోని మాతృమూర్తులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం మండల అధ్యక్షులుగా వేంకటేశం గౌడ్



చిగురుమామిడి, ఆగస్టు 25 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గౌడ సంఘం మండల అధ్యక్షుడిగా గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బొమ్మగాని వెంకటేశం గౌడ్ ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం స్థానిక శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో జరిగిన గౌడ సంఘం మండల స్థాయి సమావేశంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడిగా ఇందుర్తి మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఆకుల మొగిలి,బండారుపల్లి చంద్రయ్య గౌడ్,ఆకుల శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీటీసీ పరకాల కొండయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శిగా ముల్కనూర్ గ్రామానికి చెందిన బుర్ర తిరుపతి గౌడ్,సహాయ కార్యదర్శిగా బత్తిని మల్లేశం గౌడ్, కొండ కనకయ్య గౌడ్, వీరగోని విజ్జగిరి గౌడ్, ఆర్గనైజింగ్ ఇన్ చార్జిగా ముల్కనూర్ గ్రామానికి చెందిన పూదరి వేణుగోపాల్ గౌడ్, కోశాధికారిగా ఉల్లంపల్లి గ్రామానికి చెందిన చెప్యాల శ్రీనివాస్ గౌడ్,సలహాదారులుగా దేశిని రాజయ్య గౌడ్,బుర్ర నారాయణ, తోడేటి శ్రీనివాస్,తాళ్లపల్లి సంపత్ గౌడ్,కార్యవర్గ సభ్యులుగా బండరిపల్లి రాజమల్లుగౌడ్,పులి పరశురాములు,గట్టు మొగిలి,గట్టు మధు గౌడ్,బుర్ర భద్రయ్య,బుర్ర లక్ష్మణ్, సుధగోని మధు గౌడ్ ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షుడు ఆకుల మొగిలి తెలిపారు.తమ ఎన్నికకు సహకరించిన కుల బంధువులకు నూతన కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అందరూ ఐక్యతతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని వెల్లడించారు.



## ఆర్థిక సాయం, బియ్యం అందజేత

లక్షెట్టిపేట్, ఆగస్టు 24 (మనం న్యూస్ ): మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన బెక్కం వినోద్ కు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు తీసివేయడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుసుకుని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సాయంతో పాటు బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్రతాప్ రావు రెండు వేల రూపాయలు, పేరం రవీందర్ 25 కేజీల బియ్యంతో పాటు వెయ్యి రూపాయలు, సూర్య ప్రసన్న 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కందుల లింగన్న, గ్రామపంచాయితీ వార్డు సభ్యులు కోట సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు రాయమల్లు, ప్రకాష్,బొల్లం వెంకట్, సర్పంచ్ శ్రీను కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



శంకరపట్నం, ఆగస్టు 25( మనం న్యూస్)ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణిని శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ మానకొండూరు శాసనసభ్యులు రసమయి బాలకిషన్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరి అయిన చెక్కులను కరీంపేట గ్రామానికి చెందిన లబ్దిదారులు సంబు శ్రీనివాస్, సంబు గట్టయ్యలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గాండ్ల తిరుపతి, మండల కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాజాపాషా, బిఆరెస్ గ్రామ అధ్యక్షులు సంబు రమేష్, నాయకులు గోపి శ్రీనివాస్, వనపర్తి ఐలయ్య, మేరుగు శ్రీనివాస్, రాసమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్ కోసమే బిజెపి పనిచేస్తోంది

### అస్సాం బిజెపి ఎమ్మెల్యే దిగంత కలిత

తిమ్మాపూర్, ఆగస్టు 25 (మనం న్యూస్): ప్రజల సంక్షేమం, దేశ భవిష్యత్తు కోసమే భారతీయ జనతా పార్టీ పనిచేస్తోందని అస్సాం రాష్ట్రం కమల్ పూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దిగంత కలిత పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతం, గెలుపు కోసం అనుసరించాల్సిన విధానాలపై జాతీయ పార్టీ ఆదేశాల మేరకు వివిధ రాష్ట్రాల నుండి బీజేపీ ఎమ్మెల్యే లు పర్యటిస్తు న్నారు.ఈ సందర్భంగా అస్సాం రాష్ట్రం కమల్ పూర్ ఎమ్మెల్యే దిగంత కలిత శుక్రవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మండల నాయకులతో పలు అంశాలపై మాట్లాడారు. అనంతరం వివిధ గ్రామాల్లో పర్యటించి, బూత్ స్థాయిలో అధ్యక్షులు కార్యకర్తలు చేయాల్సిన ముఖ్యమైన పార్టీ పనులను వివరించారు. కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఉండాలని సూచించారు. కొత్తపెల్లి గ్రామంలో కొన్ని ఇండ్ల వద్ద కమలం పువ్వుతో కూడిన చిత్రాన్ని ఆయనే స్వయంగా రంగులతో వేసారు. గ్రామంలోని ప్రధాన కూడళ్ళ వద్ద పార్టీ గుర్తుతో చిత్రాన్ని వేయాలని కార్యకర్తలకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులతో




ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్ లను పరిశీలించారు. మండలంలోని బూత్ కమిటీ లు, శక్తి కేంద్రాలు, మండల కమిటీ, పలు మోర్చా కమిటీ ల పనితీరు ను అడిగి తెలుసు కున్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రంగు భాస్కర చారి, మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, మానకొండూర్ నియోజకవర్గ నాయకులు గడ్డం నాగరాజు, సొల్లు అజయ్ వర్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు మావురపు సంపత్, ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మార్క హరికృష్ణ గౌడ్, ఒడ్నాల రవీందర్, పబ్బ తిరుపతి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బోనాల మోహన్, అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుర్సెట్టి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

### మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు



జమ్మికుంట, ఆగస్టు 25 (మనం న్యూస్): జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర రావు అన్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం పలు అభి వృద్ధి పనుల నిర్వహణ, బిల్లుల చెల్లింపులపై సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వార్డులలో అభివృద్ధి పనులు, బిల్లుల చెల్లింపుల పై 25 అంశాలను ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.ఈ సమావేశంలో కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు, మేనేజర్ భూపాల్ రెడ్డి, ఏఇ వరుణ్, టిపిఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వకుళాభరణంను కలిసిన కౌశిక్ రెడ్డి



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 25 (మనం న్యూస్): బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావును ఎమ్మెల్సీ, హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌషిక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం వకుణాభరణం నివాసానికి వెళ్లిన కౌషిక్ రెడ్డిని శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం కెసిఆర్ ఆధ్వర్యంలోనే అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ చేసిన సంక్షేమ పథకాలతో మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అలాగే హుజురాబాద్ లో భారీ మెజార్టీతో గెలుపు పొందడం ఖాయమని అన్నారు.

## ఓటరు నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి

### తహసిల్దార్ ఉదయ్ కుమార్



వెల్గటూర్, ఆగస్టు 25 (మనం న్యూస్): ఓటర్ల నమోదు ప్రక్రియను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎండపల్లి తాహసిల్దార్ మెండి ఉదయ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల సంఘం ఆగస్టు 26,27, సెప్టెంబర్ 2,3 వ తేదీల్లో ఆయా గ్రామాల్లో బూత్ లెవల్ అధికారులతో ఓట్ల నమోదు కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఇందులో భాగంగా 18 సంవత్సరాలు నిండిన వారికి నూతన ఓట్ల నమోదు కు ఫామ్ 6, ఇదివరకే ఉన్న గుర్తింపు కార్డుల్లో తప్పుల సవరణల కు ఫామ్ 8 ద్వారా ప్రత్యేకం గా చేపడుతున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు



చిగురుమామిడి , ఆగస్టు 25 (మనం న్యూస్)ః సీఎం కేసీఆర్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడికి బిజెపి రాష్ట్ర నాయత్వం పిలుపునిచ్చిన నేపథ్యంలో కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ముట్టడికి తరలివెళ్తున్నారన్న సమాచారంతో బిజెపి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు దుడ్డేల లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి పైడిపల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కంది శంకర్, గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి లోకిన్ ఆంజనేయులు,మండల కార్యదర్శి పడాల శ్రీనివాస్,నాయకులు నిమ్మ రమాకాంత్ రెడ్డి, దోంత కర్ణక్కర్, గందె చిరంజీవి,పెసరి హరీష్, అనిల్ తదితరులను అదుపులోకి తీసుకున్నారు.



## నిరుపేద వృద్ధురాలికి నిలువనీడ కల్పించండి

### కాంగ్రెస్ నాయకులు గడ్డి శ్రీనివాస్


ఇల్లందకుంట ఆగస్టు 25 (మనం న్యూస్)ః నిలువ నీడలేక గత ఇరవై ఏళ్లుగా చెట్ల కింద తలదాచుకుంటోన్న మండలంలోని గడ్డివాని పల్లి గ్రామానికి చెందిన గొర్ల ఓదెమ్మ అనే నిరుపేద వృద్ధురాలికి ప్రభుత్వం తక్షణమే ఇంటిని కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు గడ్డి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఓదెమ్మకు గృహలక్ష్మి పథకం కింద ఇల్లు కేటాయించాలని కోరుతూ శుక్రవారం ఆయన ఓదెమ్మతో గ్రామపంచాయితీ కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా సర్పంచ్, కార్యదర్శి అందుబాటులో లేకపోవడంతో బిల్ కలెక్టర్‌కు దరఖాస్తు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి సొంత నివాసం లేక చెట్టుకిందనే జీవనం కొనసాగిస్తున్న ఓదెమ్మకు గృహలక్ష్మి పథకానికి నిజమైన అర్హత కలిగిన మహిళ అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఇంటిని నిర్మించి అందించాలని డిమాండ్ చేశారు.

## సమాచార హక్కు కార్యకర్తల సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా రాజేంద్రప్రసాద్



జమ్మికుంట, ఆగస్టు 25 (మనం న్యూస్)ః సమాచార హక్కు కార్యకర్తల సంఘం అధ్యక్షులు ముత్తు గురువారం నూతన రాష్ట్ర కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండలానికి చెందిన దొడ్డే రాజేంద్ర ప్రసాద్‌ను రాష్ట్ర జాయిం ట్ సెక్రటరీగా నియ మించారు. ప్రెసిడెంట్ గా జి ప్రభాకర్, వైస్ ప్రెసిడెంట్ గా జి శ్రీనివాస్, సెక్రెటరీగా ఆర్ వెంకట్ రెడ్డిని నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా దొడ్డే రాజేంద్రప్రసాద్ మాట్లా డుతూ సమాచార హక్కు చట్టాన్ని పట్టణ, గ్రామస్థాయిలో తీసుకెళ్లడమే లక్ష్యంగా ముందుకుసాగుతామని తెలిపారు. సమాచార హక్కు చట్టంపై గ్రామాల్లోని ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. తనను నియమించిన వ్యవస్థాపక అధ్యక్షులు ముత్తుకు కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ మైనార్టీ సెల్ పట్టణాధ్యక్షులుగా అంజాద్‌ఖాన్



మంచిర్యాల, ఆగస్టు 25 ( మనం న్యూస్ ) : బిఆర్ఎస్ మంచిర్యాల పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షునిగా ఖాజా అంజాద్ ఖాన్ ను మంచిర్యాల ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు నియమించారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో జరిగిన కార్యక్రమం లో ఆయనకు నియామకపత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమం లో యువనాయకుడు ఎన్. విజిత్ రావు, మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, పలువురు కౌన్సిలర్లు, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ టైర్లను దొంగిలించిన ఇద్దరి అరెస్ట్



జమ్మికుంట, ఆగస్టు 25 (మనం న్యూస్)ః జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్ మండలాలలోని పలు గ్రామాలకు చెందిన రైతులకు సంబంధించిన ట్రాక్టర్ టైర్లను, డెస్కులను దొంగిలించిన ఇద్దరిని జమ్మికుంట పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన రాచపల్లి సమ్మయ్యకు చెందిన రెండు ట్రాక్టర్ టైర్లు, డెస్కులు అదేవిధంగా వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన బోయిని అనిల్ కు చెందిన టైర్లు డెస్కులు దొంగిలించారు. అదేవిధంగా ఇల్లందకుంట మండలంలోని చిన్నకొమిటిపల్లి, మల్యాల గ్రామ శివారులో ఉన్న ట్రాక్టర్ టైర్లు, డెస్కులు దొంగిలించడంతోపాటు హుజురాబాద్ మండలంలోని చెల్పూర్, రాజ పల్లి గ్రామాల్లో గల ట్రాక్టర్ టైర్లు, డిస్కులను దొంగిలించారు. దొంగిలించిన టైర్లను అమ్మడానికి టాటా ఏసీ టీఎస్ యూసి 39 62 వాహనంలో కురుమ శ్రీనివాస్, నెల్లి వంశీలు కొత్తపల్లి మీదిగా తరలిస్తుండగా సీఐ రమేష్ ఆధ్వర్యంలో వారిని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. వీటి విలువ సుమారు ఆరు లక్షల 50 వేల రూపాయలు ఉంటుందని సి ఎ సి పి జీవన్ రెడ్డి తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో వ్యవహరించిన జమ్మికుంట పోలీస్ సిబ్బందిని ఆయన అభినందించారు.

## బిజెపి నాయకుల అరెస్టు



జమ్మికుంట, ఆగస్టు 25 (మనం న్యూస్)ః బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ముట్టడికి వెళుతున్న బిజెపి శ్రేణులను జమ్మికుంట పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 2018 ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన అనేక రకాల హామీలు అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ హామీలు నెరవేర్చడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తిగా వైఫల్యం చెందాడని జీడి మల్లేష్ తీవ్రంగా మండిపడ్డాడు. తెలంగాణ ఏర్పడితే మా బతుకులు బాగుపడతాయని, తెలంగాణ ప్రజలు ఉద్యమాలు చేసి, అనేకమంది ఉద్యమకారులు ఆత్మబలిదానాలు చేసుకుంటే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు మొతే స్వామి,కార్యదర్శి మొడం రాజు, ఓబిసి మోర్చ అధ్యక్షుడు బూరుగుపల్లి రాము, గరిగంటి శ్రీధర్. రాచపల్లి రాజకుమార్,గిరవేణి ఐలయ్య. గుండ్ల రాజ్ కుమార్, ఉయ్యాల రాకేష్, సింకిశాల తిరుపతిరావు, యాద అనిల్ వాసాల మల్లేష్, ఏంగళ రాజమౌళి, ఏంగళ రాజు.బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## చేవెళ్ల దళిత డిక్లరేషన్ సభకు దళితులంతా తరలిరండి

### జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు అరుణ్ కుమార్



కరీంనగర్, ఆగస్టు 25 (మనం న్యూస్): తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం చేవెళ్లలో జరుగనున్న దళిత డిక్లరేషన్ సభకు కరీంనగర్ జిల్లాలోని దళితులంతా తరలిరా వాలని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవా రం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే హాజరుకానున్న ఈ సభలో దళితుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా పాటుపడనుందో దళిత డిక్లరేషన్ ద్వారా తెలియజేస్తారని తెలిపారు. దళిత ముఖ్యమంత్రి నినాదంతో గద్దెనెక్కిన కేసీఆర్ గత తొమ్మిది సంవత్సరాలుగా దళితులను మోసం చేస్తూనే ఉన్నారని, దళితులకు మూడెకరాల భూమి గానీ, డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు గాని మంజూరు చేయకుండా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ లోని వేల కోట్ల నిధులను దారి మళ్లించి దళిత ద్రోహిగా మిగిలిపోయారని విమర్శించారు. దళితులు బిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితుల్లో లేరని రానున్న ఎన్నికల్లో ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ వైపున నిలబడి బిఆర్ఎస్ ఓటమిలో కీలక పాత్ర పోషిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 25 (మనం న్యూస్): జిల్లాలోని అల్ప సంఖ్యాక వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న 100 శాతం రాయితీ రుణాల ఆర్థిక చేయూత కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేతతో కలిసి 100 శాతం రాయితీ రుణాల లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మైనారిటీలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 73 మంది అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని, ఈ నిధుల వినియోగంపై లబ్ధిదారులకు వచ్చి పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో 39 మంది, బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలో 27 మంది, జన్నారం మండలంలో 7 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం చెక్కులు అందించడం జరిగిందని తెలిపారు. 2వ విడత కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గానికి 120 మంది



చొప్పున 360 మంది లబ్దిదారులను ఎంపిక చేసి వారం రోజులలోగా చెక్కులు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రాయితీ రుణం పొందిన లబ్దిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రసమయికి శుభాకాంక్షల వెల్లువ



తిమ్మాపూర్, ఆగస్టు 25 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా మానకొండూర్ అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను ప్రకటించిన నేపథ్యంలో ఆయనకు అభినందనలు శుభాకాంక్షలు వెల్లువెత్తుతు న్నాయి. ఈ సందర్భంగా బాలకిషన్‌ను కలిసేందుకు వస్తోన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులతో శుక్రవారం క్యాంపు కార్యాలయం పూర్తిగా సం

## సందడిగా మారిన క్యాంపు కార్యాలయం

దడిగా మారింది. మానకొండూర్ నియోజకవర్గంలోని పలు మండలాల నుండి ప్రజాప్రతినిధులు, బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు, యువజన, విద్యార్థి విభాగం నాయకులు, భారీ సంఖ్యలో తరలివచ్చి ఘనంగా సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, జడ్పిటిసి తాళ్ల పల్లి శేఖర్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి, నాయకులు సల్ల రవీందర్, జాప శ్రీనివాస్ రెడ్డి తో పాటు ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభి మానులు, తదితరులు పాల్గొన్నారు.

### రసమయి సమక్షంలో పార్టీలోకి యువ సైన్యం...

మానకొండూర్ నియోజకవర్గంలోని యువ సైన్యం గులాబీ గూటికి భారీగా చేరింది. శంకరపట్నం మండలం తాడికల్, ధర్మారం, చింతగుట్ట గట్టు గ్రామాల్లోని వివిధ పార్టీలకు చెందిన యువకులు రసమయి బాలకిషన్ సమక్షంలో పార్టీలో చేరగా, కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీ.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, సర్పంచులు, ఎంపీ టీసీలు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, తది తరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ టికెట్ కోసం కొత్త జయపాల్ రెడ్డి దరఖాస్తు

## అవకాశమిస్తే కాంగ్రెస్ జెండా ఎగురవేస్తా

## మైత్రి గ్రూప్ ఛైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి



కరీంనగర్,ఆగస్టు25( మనంన్యూస్): కరీంనగర్ అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు మైత్రి గ్రూప్ ఛైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి. గురువారం టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సమక్షంలో ఆ పార్టీలో చేరిన కొత్త జయపాల్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్లో కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అధిష్ఠానం తనకు టికెట్ కేటాయిస్తేకరీంనగర్‌లోకాంగ్రెస్ జెండా ఎగురేస్తామన్న ధీమా వ్యక్తం చేశారు. కొత్త జయపాల్ రెడ్డి. 2018లో చొప్పదండి అసెంబ్లీ నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యంకు మద్దతుగా నిలిచి 50 వేల ఓట్లు తీసుకొచ్చానని గుర్తు చేశారు. కొత్త జయపాల్ రెడ్డి. కరీంనగర్ నియోజక వర్గంలో అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టానని..తనకు అదిష్టానం టికెట్ ఇస్తే గెలిచి నియోజక వర్గ ప్రజలకు సేవ చేస్తానన్నారు. కరోనా కష్ట కాలంలో అన్ని ఆశ్రమాలకు సరుకులు, ఇతర అవసరాలు తీర్చానన్నారు. ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం అందిస్తున్నట్లు చెప్పారు. కరీంనగర్ నియోజక వర్గంలో అన్ని వర్గాల మద్దతు తనకుందని ,ఈ ఎన్నికల్లో అవకాశం ఇస్తే గెలిచే సత్తా తనకు ఉందని స్పష్టం చేశారు.



# ఘనంగా వరలక్ష్మీ వ్రతం

మందమర్రి ఆగస్టు 25( మనం న్యూస్): శ్రావణమాసంలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే వరలక్ష్మీ వ్రత మును బురదగుడంలోని శ్రీశ్రీశ్రీ త్రిశక్తి అష్టలక్ష్మి మహంకాళి దేవాలయం లో శుక్రవారం ఘనంగా మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆలయ పూజారి సతీష్ భవాని దంపతులు మంత్రోచ్ఛరణల మధ్య మహిళలు వ్రతాన్ని ఆచరించారు. మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని ఆచరించారు .ఈ సందర్భంగా సతీష్ భవాని మా ట్లాడుతూ శ్రావణ మాసంలో వచ్చే అత్యంత ముఖ్యమైన పండుగలు వరలక్ష్మీ వ్రతం ఒకటి అని మహిళలు తమ పసుపు కుంకుమ సౌభాగ్యం కోసం ఈ వ్రతాన్ని ఆచరిస్తారని వరలక్ష్మీ వ్రతం ఆచరించడం వల్ల ఆ కుటుంబంలో సుఖసంతోషాలు అష్ట ఐశ్వర్యాలులక్ష్మీదేవి ప్రసాదిస్తుందని పేర్కొన్నారు. సుమారు 150 మందికి పైగా మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయం ఆవరణ అంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



# ప్రజ్ఞానందకు అభినందనల వెల్లువ

## జీనియస్ చెస్ అకాడమీలో అభినందన కార్యక్రమం

కరీంనగర్, ఆగస్టు 25 (మనం న్యూస్): ఫీడే వరల్ కప్-2023 లో అత్యంత ప్రతిభ కనబరిచి రెండో స్థానంలో నిలిచిన భారత యువ చదరంగ ఆటగాడు ప్రజ్ఞానంద కు జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్, కంకటి కనకయ్య తో పాటు క్రీడాకారులు, తల్లిదండ్రులు అభినందనలు తెలుపుకుంటూ స్వీట్లు పంచుకున్నారు. అనంతరం అనూప్ కుమార్ మాట్లాడుతూ ప్రజ్ఞానంద ప్రదర్శించిన ఆట తీరు చూస్తుంటే అతి త్వరలో ప్రపంచ ఛాంపియన్‌గా ఆవిర్భవిస్తారన్నారు. ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశాభావాన్ని వ్యక్తపరుస్తూ కరీంనగర్ జిల్లా లోని క్రీడాకారులు ప్రజ్ఞానంద స్ఫూర్తిగా గెలుపు బాటలో పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కో-ఆర్డినేటర్ సృజన్ కుమార్ , కోచ్‌లు అభిరామ్, బేబి, తరుణ్, వరుణ్, అరుణ్ పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు అవగాహన అవగాహన సదస్సు



లక్సెట్టిపేట్, ఆగస్టు 24 (మనం న్యూస్ ): పట్టణంలోని ఎస్వార్ గార్డెన్స్ లో శుక్రవారం పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల పట్ల ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణ, ఎస్సై లక్ష్మణ్ లు అభయ్ యాప్, క్యూ ఆర్ కోడ్, ట్రాఫిక్ రూల్స్ గురించి వివరించారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ప్రయాణీకులతో మర్యాదగా ప్రవర్తించాలని, అతి వేగంగా ఆటోలు నడపవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ అభయ్ యాప్ ను తమ ఫోన్ లో ఇన్‌స్టాల్ చేసుకోవాలని, ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది ఆటో డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కొలిపాక శ్రీను జన్మదిన వేడుకలు



సుల్తానాబాద్,ఆగస్టు 25 మనం న్యూస్ : పెద్దపల్లి జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు పెద్దపల్లి పట్టణ 18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక శ్రీను జన్మదిన వేడుకలు సుల్తానాబాద్ పట్టణంలో ముదిరాజ్ కులస్థుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా డైరెక్టర్ వీరస్వామి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ వీరస్వామి, బోయిని వినోద్,పిట్టల రమేష్,కలవల శ్రీనివాస్,తూడి కనకయ్య, పిల్లలతో పాటు ముదిరాజ్ కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



కొత్తపల్లి ఆగస్టు 25 (మనం న్యూస్): పట్టణంలోని స్థానిక ఏడో వార్డులో మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు కమిషనర్ వేణుమాధవ్ తో కలిసి ఎస్‌డిఎఫ్ నిధుల(స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ ) కింద ఇరవై రెండు లక్షల రూపాయలతో బత్తిని గంగయ్య ఇంటి నుండి ఆర్ బి రోడ్ వరకు,దూస రమేశ్ ఇంటి నుండి ఆర్ బి వరకు ,మూడో వార్డులో ఐదు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు రెండో వార్డు రాణిపూర్ లో 15 లక్షల రూపాయలతో సి సి, డ్రైనేజ్ నిర్మాణం , 11వ వార్డులో ఆరు లక్షల రూపాయల సీసీ రోడ్డు , డ్రైనేజీ నిర్మాణం మొత్తం 48 లక్షల రూపాయలతో శుక్రవారం కొత్తపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు మాట్లాడుతూ మంత్రి గంగుల కమలాకర్ సహకారం తో కొత్తపల్లి పట్టణంలో ఇంకా మిగిలి ఉన్న సిసి రోడ్లు మరియు డ్రైనేజీ ల పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు జేరిపోతుల మొండయ్య చింతల సత్యనారాయణ రెడ్డి ,బండ గోపాల్ రెడ్డి , ఏ ఈ అసిఫ్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గోశాలకు పండ్లు,గో గ్రాసాన్ని అందజేసిన లయన్స్ క్లబ్



సుల్తానాబాద్,ఆగస్టు 25 మనం న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో పవిత్ర శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని మున్సిపల్ పరిధిలోని యాదవనగర్‌లో నిర్వహిస్తున్న శ్రీ ధర్మ శాస్త్ర గోశాలలోని గోవులకు 50 కిలోల గో గ్రాసంతో పాటు అరటి పండ్లను తన సొంత ఖర్చుతో నోముల శ్రీనివాస్‌రెడ్డి అందించారు. ఈ సందర్భంగా జిల్లా కో ఆర్డినేటర్ లయన్ మాటేటి శ్రీనివాస్ మాట్లాడుతూ గో రక్షణకు,గోశాల నిర్వహణకు పట్టణ ప్రజలు,సామాజిక సేవకులు చేయూతనందించాలని కోరారు. అనంతరం గోశాల ప్రతినిధులు లయన్స్ క్లబ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్‌రెడ్డి,జిల్లా కో ఆర్డినేటర్,జూలూరి అశోక్, ఉపాధ్యక్షులు పిట్టల వెంకటేష్,కట్ల సంపత్,తమ్మనవేణి సతీష్,గోశాల వ్యవస్థాపకులు బండారి సూర్య,దొడ్ల దేవేందర్, పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో పర్యటించిన స్పెషల్ ఆఫీసర్



రామగిరి, ఆగస్టు 25 మనం న్యూస్ : రామగిరి మండలం రత్నాపూర్, బేగంపేట గ్రామలలో శుక్రవారం మండల స్పెషల్ ఆఫీసర్, మైన్స్ ఏడి రావు.సాయినాథ పర్యటించారు. గ్రామాలలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. వర్షాకాలంలో నీరు నిలువకుండడా చూడాలని సూచించారు. దోమల నివారణకు చర్యలు చే పట్టాలన్నారు. కలుషిత నీరు తాగవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఇనుముల రమేష్, సర్పంచులు పల్లె ప్రతిమ పీవీరావు,బుర్ర పద్మ శంకర్‌గౌడ్,సెక్రటరీ లు పెండ్లి రమ్య,రాం మోహన్,తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత పోలీసుల బాధ్యత

### మహిళల రక్షణ కోసం షీ టీంలు

### మీకు మేము ఎల్లప్పుడూ రక్ష అని

### పోలీస్ భరోసా ఏసిపి ఎడ్ల మహేష్

సుల్తానాబాద్,ఆగస్టు 25 మనం న్యూస్ : రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఆదేవాల మేరకు మహిళల రక్షణ,భద్రతకి పోలీస్‌శాఖ ఎప్పుడు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని,అది మా బాధ్యత భరోసా కల్పిస్తూ పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్‌వీఆర్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించిన మహిళల భద్రత- పోలీసుల బాధ్యత అనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలు,వేధింపులు ఉమెన్ సేఫ్టీ,షీ టీమ్స్,హాక్ ఐ యాప్,అభయ యాప్‌ల యొక్క ఉపయోగం గురించి తెలిపారు.మహిళల రక్షణ కోసం షీ టీంలు పనిచేస్తున్నాయన్నారు. మహిళలు, విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈవ్ టీజింగ్,ర్యాగింగ్‌కు పాల్పడితే జరిమానాలతో పాటు జైలుశిక్ష తప్పదన్నారు.





తాత్కాలిక అనందాల కోసం ప్రలోభాలకు,ఆకర్షణలకు గురై భవిష్యత్తు జీవితం నాశనం చేసుకోవద్దని విద్యార్థులు విద్యార్థి దశ నుంచే మంచి లక్ష్యాలు అలవర్చుకొని పట్టుదలతో కష్టపడి ఉద్యోగాలు సంపాదించుకోవాలని చదువు వలనే సమాజంజలో మంచి గుర్తింపు వస్తుందని విద్యార్థులకు ఏసీపీ సూచించారు. అన్‌లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుట,తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడంతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని,మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని,తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు,బంధువులకు,చుట్టూ ప్రక్కల వారికి,మీ గ్రామంలలో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పై,రోడ్ సేఫ్టీలపై అవగాహనా ఉండాలని,తల్లిదండ్రులకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని,రోడ్డు భద్రతా నియామాల పాటించాలని,వాహనాలకు సంబంధిత పత్రాలన్నీ ఉంచుకోవాలని సూచించాలని తెలిపారు. అనంతరం పోలీస్ అధికారులకు అలాగే పాత్రికేయులకు పాఠశాల విద్యార్థినీలు రాఖీలు కట్టారు. ఈ అవగాహన కార్యక్రమంలో సుల్తానాబాద్ సిఐ జగదీష్,జగదీష్,సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ రహీమ్,ఎస్సైలు విజేందర్ ,శ్రీనివాస్, వెంకటకృష్ణ,అష్వీని,షీ టీమ్ ఎస్ఐ రాజేంద్ర ప్రసాద్‌తో పాటు పెద్ద సంఖ్యలో పలు కళాశాల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్నను గుర్తించింది తెలంగాణ ప్రభుత్వం

### తెలంగాణ రాష్ట్ర గీత కార్పొరేషన్ చైర్మన్ రవికుమార్‌గౌడ్



సుల్తానాబాద్,ఆగస్టు 25 మనం న్యూస్ : సర్దార్ సర్వాయి పాపన్నకు గుర్తింపుకు తీసుకొచ్చినది తెలంగాణ రాష్ట్ర ౹ ం మేనని తెలంగాణ రాష్ట్ర గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో గౌడ సంఘం నాయకులు రవికుమార్‌కు ఘనస్వాగతం పలికారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత రమేష్‌గౌడ్ గృహానికి వచ్చిన ఆయనకు చైర్‌పర్సన్ పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో సర్దార్ సర్వాయి పాపన్న చరిత్ర వెలుగులోకి రాకుండా గత ప్రభుత్వాలు వ్యవహరించాయని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం శ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి కార్యక్రమాన్ని అధికాకంగా నిర్వహించడం చాలా గొప్ప విషయం అలాగే కార్పొరేషన్ ద్వారా తెలంగాణ ప్రభుత్వం చే గౌడ కులస్థులకు చేయూతనివ్వడానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మల్యాల రామచంద్రగౌడ్, ములుగురి అంజయ్యగౌడ్,బుర్ర శ్రీనివాస్‌గౌడ్,వేగోళం అబ్బాయ్యగౌడ్,గడ్డ ం అంజయ్యగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 ఏరియాలో వార్షిక ప్రణాళిక కమిటీ పర్యటన




రామగిరి,ఆగస్టు 25 మనం న్యూస్ : 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్దేశించిన లక్ష్యాలను సాధించుట కొరకు కావాలసిన యంత్రాలు,ఇతర పరికరాలపై జిఎం(ఐ అండ్ పి ఎం),కమిటీ కన్వీనర్ ఏ.రవికుమార్,ఆర్జీ-3 జిఎం ఎన్ సుధాకర్‌రావుతో పాటు సంబంధింత అధికారులతో శుక్రవారం జిఎం కార్యాలయము నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను, బొగ్గు నాణ్యతను,బొగ్గు నాణ్యతను,బొగ్గు ఉత్పత్తిని సాధించేందుకు ఉపరితల గనులకు అవసరమ య్యే యంత్రాలు,సామాగ్రి,ఎలక్ట్రికల్ మిషనరీ పనిముట్లు,పరికరాలు,వివిధ యంత్రాలకు కావాలసిన విడిభాగాలు గురించి కమిటీ సభ్యులు,సంబంధింత అధికారులు క్షుణ్ణంగా చర్చించారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసి నిర్దేధించిన లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజనీర్ పి.ఎలీషా,ఎస్ ఓ టు జిఎం జి.రఘుపతి,ప్రాజెక్ట్ అధికారులు ఎన్.రాధాకృష్ణ,కె రాజేందర్, ఎన్.రమేష్,ఐఈడి డిజిఎం కె.చంద్రశేఖర్,సిహెచ్ పి డిజిఎం కాశీ విశ్వేశ్వర రావు,సివిల్ డిజిఎం పద్మరాజు,కమిటీ సభ్యులు చక్రవర్తి,రామకృష్ణ,రామారావులతో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కవిత, జీవన్‌రెడ్డిలకు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ శ్రేణులు

### గజమాలతో ఘనంగా సత్కారం

### వేలాదిగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు

ఆర్మూర్, ఆగస్ట్25 (మనం న్యూస్ ): కెసిఆర్ ప్రకటించిన జాబితాలో ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ నుంచి పోటీ చేసే అవకాశం దక్కించుకున్న తర్వాత మొదటిసారి వచ్చిన ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి కి నియోజకవర్గ ప్రజలు అఖండ స్వాగతం పలికారు. పెర్కిట్ నుంచి అంకాపూర్ లోని జీవన్ రెడ్డి నివాసం వరకు రెండు వేలకుపైగా కార్లు, వేల సంఖ్యలో బైకులతో భారీ ర్యాలీ నిర్వహించిన అభిమాన నాయకునికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, పార్టీ ముఖ్య నేతలు పాదయాత్ర నిర్వహించారు. వేలాది తరలివచ్చిన పార్టీ శ్రేణులు తమ అభిమాన నాయకులు కవిత, జీవన్ రెడ్డి లను గజమాలలతో ఘనంగా సన్మానించారు. యువకులు డప్పు వాయిద్యాలతో టపాకాయలు కాలుస్తూ, ఆటాపాటలతో కేరింతలు కొట్టారు. బోనాలతో కదిలి వచ్చిన మహిళలు జీవన్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ దీవించారు. రోడ్లకిరువైపులా ఉన్న భవనాలపై నుంచి ప్రజలు పూల వర్షం కురిపించారు. దారి వెంట భారీగా అలంకరించిన ప్లెక్సీలు, జెండాలు, బ్యానర్లు, కటౌట్లతో ఆర్మూర్ పట్టణమంతా గులాబీ కాంతులతో గుభాళించింది. నియోజకవర్గం నలుమూలల నుంచి తండోపతండాలుగా తరలివచ్చిన జనం జీవన్ రెడ్డికి నీరాజనాలు పట్టారు. ప్రజా ఆశీర్వాద ర్యాలీ గ్రాండ్ సక్సెస్ కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం వెల్లివిరిసింది.

**ఆర్మూర్ ప్రజలకు పాదాభి వందనాలు**
**: ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**



తనకు అఖండ స్వాగతం పలికిన నియోజకవర్గ ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నట్లు ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు వ్యక్తులు కాదు మహాశక్తులని ఆయన అభివర్ణించారు. గులాబీ జెండా ప్రజల గుండె చప్పుడు, తెలంగాణ ఆత్మగౌరవ పతాక అని ఆయన పేర్కొన్నారు. 2014లో అక్షర తృతీయ రోజు కేసీఆర్ పార్టీ తొలి టికెట్ తనకిచ్చి దీవించగా, ప్రజలు 15వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని, 2018లో రెండోసారి 30వేల మెజారిటీతో గెలిపించారని గుర్తు చేశారు. తిరిగి శ్రావణ శుక్రవారం రోజు వరలక్ష్మి మాత ఆశీస్సులతో మూడోసారి ముందుకొచ్చానని ఈ సారి లక్ష మెజారిటీతో గెలిపించాలని జీవన్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## భీంగల్‌లో బిజెపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రవాసీ అభియాన్

భీంగల్, ఆగస్టు 25 (మనం న్యూస్): భీంగల్‌లో శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రవాసీ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిలుగా కర్ణాటక రాష్ట్ర నిప్పని నియోజకవర్గ ఎమ్మెల్యే జొల్లె శశికళ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డిలు మండలంలో పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. మొదట భీంగల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశంలో మాట్లాడుతూ కార్యకర్తలందరూ అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో బిజెపికి ఘన విజయాన్ని అందించి, డబుల్ ఇంజిన్ సర్కార్ రావడానికి పాటుపడాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం ప్రవేశపెట్టివుంటే రైతులకు చాలా లబ్ధి చేకూరేదని అన్నారు. కేంద్ర ప్రభుతం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అనంతరం లింబాద్రి గుట్ట వద్ద కార్యకర్తలతో ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దొళ్ల గంగారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్,బిజెపి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, భీంగల్ మండల అధ్యక్షులు మహిపాల్ , పట్టణ అధ్యక్షులు యోగేశ్వర్ నర్సయ్య, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు డమంకర్ శ్రీనివాస్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ కనికరం మధు, లక్ష్మణ్ గౌడ్, నవీన్, ప్రవీణ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ పరీక్షలు



కోరుట్ల, ఆగస్టు 25 (మనం న్యూస్): కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ వద్ద శుక్రవారం ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి పరీక్షలు నిర్వహించిన వైద్యులు మధుమేహం వల్ల కలిగే దుష్పరిణామాలు , ముందు జాగ్రత్త చర్యలు గురించి వివరించారు. మధుమేహం కలగడం వలన ఎలాంటి అపోహలకు గురికాకూడదని దానికి సరియైన చికిత్స జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి ప్రమాదం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లయన్ మోర బద్రేశం క్లబ్ సీనియర్ నాయకులు గంద్ర దిలీప్ రావు క్లబ్ ప్రెసిడెంట్ వనపర్తి చంద్ర మోహన్, సెక్రెటరీ కుందారపు మహేందర్, ట్రేసరర్ కొండ బత్తిని అనంత కృష్ణ ప్రసాద్, లయన్ అన్నం అనిల్, మంచాల జగన్, పోతని ప్రవీణ్ కుమార్, చౌకి రమేష్, తుమ్మనపెల్లి సత్యనారాయణ, పడాల నారాయణ గౌడ్, పోలాస రవీందర్, జక్కని ధనుంజయ్, గాజెంగి భూషణ్, పిడుగు గుణాకర్ రెడ్డి,నల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారికి ఘనంగా ఫలపంచామృతాభిషేకం

కొత్తపల్లి, ఆగస్టు 25 (మనం న్యూస్):శ్రావణ మాసం రెండవ శుక్రవారం శ్రీ వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయం భక్తులతో కళకళలాడింది. ఈ సందర్భగా ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ అమ్మవారికి సంపూర్ణ ఫలపంచామతాభిషేకాన్ని నిర్వహించి, ప్రత్యేక పూజలు చేసి విశేష హారతులిచ్చారు. మహిళలు అమ్మవారిని దర్శించుకుని, చీరెసారేలు పెట్టి ఓడిబియ్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి సన్నిధి లో కుంకుమ పూజలు నిర్వహించగా ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగళ లక్ష్మన్, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బిపి మండల్ జయంతి



కరీంనగర్, ఆగస్టు 25 (మనం న్యూస్): బిసి రిజర్వేషన్ల పితామహుడు బిపి మండల్ జయంతి కార్యక్రమాన్ని స్థానిక బిసి సంఘ కార్యాలయం లో బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ ఇప్పుడు ఓబీసీలు విద్యా ఉద్యోగం లో అనుభవిస్తున్న 27 శాతం రిజర్వేషన్లు బిపి మండల్ చేసిన సిఫార్సు వల్లనే సాధ్యమయ్యాయని తెలిపారు. వెనుకబడిన తరగతుల స్ఫూర్తి ప్రదాత బిందేశ్వరి ప్రసాద్ మండల్ అని కొనియాడారు. బిసిలు ఎదుర్కొంటున్న వివక్షను ప్రశ్నించి ముఖ్యమంత్రి పదవిని వదులుకున్న బిసిల పక్షపాతి ఆయన అని తెలిపారు. రెండవ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడిగా బీసీ లకు 27శాతం రిజర్వేషన్లు సాధించిన గొప్ప మానవతావాది అని కొనియాడారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి బీసీ జనగణన చేసినప్పుడే ఆ మహనీయునికి నిజమైన నివాళి అర్పించనట్లు అవుతుందని తెలిపారు. బీపి మండల్ జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని కోరారు.

## ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలి

### కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 25 (మనం న్యూస్): ఈ ఏడాది అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండబోయే పౌరులు తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 26, 27తేదీలతో పాటు సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక క్యాంప్ నిర్వహించే సమయంలో సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని, ప్రజలు ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు.



# నిజామాబాద్ కామారెడ్డి

## ఎమ్మెల్యే షకీల్‌కు ధన్యవాదాలు

### శివసేన నాయకులు గోపికిషన్



బోధన్, ఆగస్టు 25 (మనం న్యూస్)ః స్థానిక అంబేద్కర్ చౌరస్తాలోని చత్రపతి శివాజీ విగ్రహానికి దిమ్మ నిర్మాణం కోసం సిడిపి ఫండ్ నిధులను కేటాయించిన ఎమ్మెల్యే షకీల్ కు శివసేన పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం శివాజీ విగ్రహ దిమ్మ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా శివసేన నాయకులు పసుపులేటి గోపి కిషన్ మాట్లాడుతూ తీర్మాణానికి సహకరించిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ రవీందర్ యాదవ్, ఫ్లోర్ లీడర్ గంగారం, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ అంకుదాము, బిజెపి మండల నాయకుడు అశోక్ గౌడ్ కౌన్సిలర్స్ దూప్ సింగ్, తోకల గంగారెడ్డి రాంబాబు,శ్రీను శివసేన పట్టణ అధ్యక్షుడు గౌతమ్ గౌడ్, భూమయ్య, ప్రీతం, బాబు కిరణ్, లోకేష్, లింగం, విజయ్, శ్రీకాంత్, రాజు, సాగర్, శ్రీను, అనిల్, గంగాధర్, సుధాకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల ధర్నా



బోధన్, ఆగస్టు 25 (మనం న్యూస్)ః మున్సిపాలిటీ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఆర్సీ వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పీఆర్టీయూ భవన్ నుండి ర్యాలీ నిర్వహించిన కార్మికులు ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు మల్లేష్, సీఐటీయూ జిల్లా నాయకుడు జె శంకర్ గౌడ్ లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో, సార్వత్రిక ఎన్నికలలో కేసీఆర్ కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2021 పీఆర్సీ నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఉద్యోగులందరికీ వేతనాలను పెంచి, దాన్ని అమలు చేస్తుండగ బోధన్ మున్సిపాలిటీలో మాత్రం 2022 నుండి పీఆర్సీ ప్రకారం వేతనాలను చెల్లిస్తున్నప్పటికీ 2021 లో ఏడు నెలల పీఆర్సీ వేతన బకాయిలను ఇప్పటికీ చెల్లించకపోవడం అన్యాయమని మండిపడ్డారు. బకాయిల కోసం అప్పటినుండి ఇప్పటివరకు అనేకసార్లు మొర పెట్టుకున్న పట్టించుకోవడంలేదని దుయ్యబట్టారు. కార్మికుల వేతనాల నుండి కట్ చేసిన పీఎఫ్,ఈఎస్ఐ డబ్బులను కార్మికుల ఖాతాలలో ఎప్పటికప్పుడు జమ చేయడం లేదన్నారు. కార్మికులకు ప్రతి నెల మొదటి వారంలో వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించకుంటే తాము ఎప్పుడైనా సమ్మెకు పూనుకుంటామని, దానికి జరిగే పరిణామాలకు మున్సిపాలిటీ, ప్రభుత్వానిదే బాధ్యత అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియూ నాయకులు ఇర్షద్,కాజా,మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు సంజీవ్,గంగాధర్, పోషమన్న, మక్కయ్య ,పార్వతి, అబ్బయ్య ,భూమయ్య, శంకర్, సైదమ్మ, పోశెట్టి, మరియమ్మ, రాజు ,సందీప్, భీమ్,పోచయ్య,సాయక్క కార్మికులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సిం అభ్యర్థి కెసిఆర్..

# మరి బిజెపి, కాంగ్రెస్‌లకు ఎవరు..?

- సిఎం అభ్యర్థులను ప్రకటించే దమ్ము బిజెపి, కాంగ్రెస్‌లకుందా..?

- రాబోయే ఎన్నికల్లో వందకు పైగా సీట్లు గెలుచుకుంటాం..

- ఆర్మూర్‌లో జీవన్ రెడ్డికి 60వేల మెజార్టీ ఖాయం

: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



ఆర్మూర్, ఆగస్టు 25 (మనం న్యూస్): బిఆర్ఎస్ సిఎం అభ్యర్థి కెసిఆర్ అని, మరి తామె అధికారంలోకి వస్తామని ప్రగల్బాలు పలుకుతున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా పార్టీల సిఎం అభ్యర్థులెవరో తెలుపాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సవాల్ విసిరారు. ముందస్తుగానే సిఎం అభ్యర్థి పేరును ప్రకటించే దమ్ము బిజెపి, కాంగ్రెస్ పార్టీలకుందా..? అని ప్రశ్నించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా, బిఆర్ఎస్, కెసిఆర్‌పై అబద్ధపు ప్ర చారాలు సాగించినా, రాష్ట్ర ప్రజలంతా కెసిఆర్ నాయకత్వంపై సానుకూలతతో ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు వందకు పైగా సీట్లలో ఘన విజయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. శుక్రవారం ఆర్మూర్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెర్కిట్ చౌరస్తాలో బిఆర్ఎస్ కార్యకర్తలనుద్ధేశించి ఆమె మాట్లాడుతూ వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ చాలన్న కాంగ్రెస్ కావాలా..? మోటార్లకు మీటర్లు పెట్టాలన్న బిజెపి కావాలా...? నిరంతరం రైతన్నల శ్రేయస్సే ముందుకు సాగుతోన్న బిఆర్ఎస్ కావాలా...? రైతులు తేల్చుకోవాలన్నారు. 2014లో ప్రజలు తమ పార్టీకి 63 సీట్లు ఇచ్చారని, 2019లో 88 స్థానాలను అందించారని, ఈ ఎన్నికల్లో ఖచ్చితంగా వందకుపైగా సీట్లు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఆర్మూర్ నియోజకవర్గం నుంచి మూడో సారి బరిలోకి దిగనున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి నియోజకవర్గ ప్రజలు వెన్నుదన్నుగా నిలవాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో జీవన్‌రెడ్డి అరవై వే ల మెజార్టీతో విజయం సాధించనున్నారని కవిత జోస్యం చెప్పారు. గత ఏడాదిన్నర కాలం నుంచి జీవన్ రెడ్డి సీఎం కేసీఆర్ తోనే ఉంటున్నారని, నీడలాగా నిరంతరం సీఎంతో కలిసి పనిచేస్తున్నారని తెలిపారు. ఆకుల లలిత పార్టీలో చేరిన తర్వాత ఆమెను గౌరవించుకున్నామని, ఆమెకు భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు ఇస్తామని స్పష్టం చేశారు. జీవన్ రెడ్డిని ఆశీర్వదించిన ఆకుల లలిత మరింత ఉన్నత స్థానంలో ఉంటారని తెలిపారు. నియోజకవర్గంలోని ఆలూరు, డొంకేశ్వర్‌ను మండల కేంద్రంగా చేశామని, ఆర్మూర్ ను రెవెన్యూ డివిజన్ చేసుకున్నామని వివరించారు. చెప్పిన ప్రతీ ఒక్కటి చేసుకుంటూ వచ్చామని, చెప్పిన పని చేస్తూ నిరంతరం అభివృద్ధికి కృషి చేస్తున్నామన్న హక్కుతోప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడగాలని కార్యకర్తలకు దిశానిర్ధేశం చేశారు. దాదాపు రూ. 15 లక్షల కోట్ల మేర కార్పొరేట్ కంపెనీలకు రుణాలను మాఫీ చేసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు ఒక్క రూపాయి కూడా రుణమాఫీ చేయలేద న్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మనకు దోస్తుకాదని, ప్రజలతో కొనసాగే ఒకఒకే వ్యక్తి సీఎం కేసీఆర్ అని, ఒకే ఒక పార్టీ బీఆర్ఎస్ అని తేల్చిచెప్పారు. మరొక్కసారి సీఎం కేసీఆర్ ను, జీవన్ రెడ్డిని ఆశీర్వదించాలని ఆర్మూర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఎంపి అర్వింద్ జన్మదిన వేడుకలు



## యువ సైన్యం ఆధ్వర్యంలో రక్తదానం

ఆర్మూర్, ఆగస్టు 25 (మనం న్యూస్)ః నిజామాబాద్ ఎంపి ఆర్వింద్ జన్మదినవేడుకలను అంకాపూర్‌కు చెందిన బిజెపి సీనియర్ నాయకులు పైడి రాకేష్ రెడ్డి నివాసంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్వింద్ పాల్గొని కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అరవింద్ యువ సైన్యం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పలెపు రాజు, పల్లె గంగరెడ్డి, నుతుల శ్రీనివాస్, మందుల బాలు తదితరులు పాల్గొన్నారు.

